# పాన్ సేవలు ఏకీకృతం.. మరింత సురక్షితం

## 6వ ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్

- 6వ ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్ జాయింట్ కమిటీ సమావేశం న్యూఢిల్లీలో నవంబర్ 21 నుంచి 22 వరకు రెండు రోజుల పాటు జరిగింది.
- ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 11% వాటాతో భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల్లో ASEAN ఒకటిగా ఉంది. 2023-24లో ద్వైపాక్షిక వాణిజ్యం 121 బిలియన్ డాలర్లు ఉంటే, 5.2% వృద్ధితో కేవలం ఏప్రిల్-అక్టోబర్ 2024లో 73 బిలియన్ డాలర్స్‌కు చేరుకుంది.

**ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్** (AITIGA)

- ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య (ఆసియాన్), భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం అమలును పర్యవేక్షించడం, నిర్వహించడం, ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్ (ఏఐటీఐజీఏ) జాయింట్ కమిటీ ప్రధాన లక్ష్యం.
- ఈ కమిటీ ఆసియాన్, భారతదేశం మధ్య ఆర్థిక ఏకీకరణను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడింది.
- AITIGA జాయింట్ కమిటీ తదుపరి సమావేశం 2025, ఫిబ్రవరిలో ఇండోనేషియాలోని జకార్తలో జరగనుంది.

**కమిటీ విధులు**

- **ఒప్పందాన్ని పర్యవేక్షించడం, సమీక్షించడం :** AITIGA నిబంధనలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అని పర్యవేక్షిస్తుంది.
- **వివాదాలను పరిష్కరించడం :** ఒప్పందానికి సంబంధించి ఆసియాన్ గ్రూప్ సభ్య దేశాలు, భారతదేశం మధ్య తలెత్తే వాణిజ్య సంబంధిత సమస్యలు లేదా వివాదాలను పరిష్కరిస్తుంది. ఒప్పందం నిబంధనలకు అనుగుణంగా పరిష్కారాలు మార్గాలను చూపుతుంది.
- వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం : వస్తుసేవల వాణిజ్య విస్తరణను సులభతరం చేస్తుంది. ఇరు వర్గాల మధ్య వాణిజ్య పన్నులు, సుంకాలు చెల్లింపుల్లో ఎదురయ్యే అడ్డంకులను తొలగిస్తుంది.
- అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల స్థితిగతులను మెరుగుపరిచేందుకు, వాణిజ్య అవసరాల ఆధారంగా ఒప్పందానికి అవసరమైన మార్గాలు సూచిస్తుంది.
- మొత్తమ్మీద ఆసియాన్, భారత్ మధ్య ఆర్థిక సంబంధాల వృద్ధికి ఈ జాయింట్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుంది.



## ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాలు




కరెంట్ అఫైర్స్

- వివిధ సాంస్కృతిక, కళా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన 88 యువ కళాకారులు 2022, 2023 సంవత్సరాలకు గాను బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాలు ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు.
- వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఆరుగురు ఉన్నారు. వారి పేర్లు:

**పురస్కార గ్రహీతలు**

- ఐ.శ్వేత ప్రసాద్ (కర్ణాటక గాత్ర సంగీతం)
- టి.రెడ్డి లక్ష్మి, మురమళ్ల సురేంద్రనాథ్ (కూచిపూడి), మల్లికార్జున రావు బచ్చల (రంగస్థలం), మంగ్లీగా పేరొందిన సత్యవతి ముదవత్ (సృజనాత్మకత, ప్రయోగాత్మక సంగీతం), అంగడి భాస్కర్(డప్పు)
- భారతరత్న పురస్కార గ్రహీత ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ పేరిట ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ (UBKUP)ని సంగీత నాటక అకాడమీ 2006లో స్థాపించింది.
- సంగీతం, నృత్యం, నాటకం, జానపద & గిరిజన కళలు, తోలుబొమ్మలాట వంటి కళా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన యువ కళాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ అవార్డుని ఏర్పాటు చేశారు.
- ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని ప్రతి సంవత్సరం సంగీత నాటక అకాడమీ ప్రదానం చేస్తుంది.
- యువ పురస్కారం రూ. 25,000/- నగదు బహుమతి, ఒక ఫలకంతో పాటు అంగవస్త్రం (plaque and anga vastram) ప్రదానం చేస్తారు.

## ఉరుగ్వే అధ్యక్షుడిగా యమాండు ఓర్సీ



- నూతన అధ్యక్షుడిగా యమాండు ఓర్సీ ఎన్నికయ్యారు. 2025, మార్చి 1న ఓర్సీ అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.
- ఓర్సీ వామపక్ష బ్రాడ్ ఫ్రంట్ సంకీర్ణానికి ప్రాతినిధ్యం వహించగా, ఆయన ప్రత్యర్థి అల్వారో డెల్గాడో అధికార సెంట్రల్-రైట్ నేషనల్ పార్టీకి ప్రాతినిధ్యం వహించారు.

**ఉరుగ్వే భౌగోళిక స్థితి**

**సరిహద్దులు :** దక్షిణ అమెరికాకు ఆగ్నేయ దిశలో ఉంది, పశ్చిమ, నైరుతి దిశలో అర్జెంటీనా, ఉత్తర, ఈశాన్యంలో బ్రెజిల్, దక్షిణాన రియో డి లా ప్లాటా(రివర్ ప్లేట్), ఆగ్నేయంలో దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రం, తూర్పున అట్లాంటిక్ మహాసముద్రాలు ఉన్నాయి.

- దక్షిణ అమెరికాలో సురినామ్ తరువాత రెండో అతిచిన్న దేశం.
- **ప్రధాన భూభాగాలు :** గుట్టలతో కూడిన మైదానాలు(rolling plains), కుచిల్లాస్ అని పిలిచే చిన్న చిన్న కొండలు, సారవంతమైన తీర లోతట్టు ప్రాంతాలు, పంపాస్ గడ్డిభూములు.
- **ఎత్తయిన ప్రదేశం :** సెర్రో కాటెడ్రల్ (514మీ), సియెర్రా కారాపే పర్వతశ్రేణిలో ఉంది.
- **లోతైన ప్రదేశం :** అట్లాంటిక్ మహాసముద్రం

## పాన్ 2.0 ప్రాజెక్ట్




- పర్మినెంట్ అకౌంట్ నంబర్ (PAN)ను ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన అన్ని డిజిటల్ వ్యవస్థల్లో కామన్ బిజినెస్ ఐడెంటిఫయర్ (సామాన్య వ్యాపార గుర్తింపు) గా చేసేందుకు రూ.1435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటైన మంత్రివర్గ సంఘం (సీసీఈఏ) ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది.
- పన్ను చెల్లింపుదార్ల రిజిస్ట్రేషన్ సేవలను సాంకేతికంగా మార్పు చేయడంతో పాటు సులువుగా, వేగంగా, మెరుగైన నాణ్యతతో సేవలందించడానికి వీలవుతుంది. కొత్త కార్డులను క్యూఆర్ కోడ్ (PAN Cards with QR Codes) తో జారీ చేస్తారు.
- ఈ ప్రాజెక్టు కింద ఇప్పటికే జారీ చేసిన పాన్ కార్డులను క్యూఆర్ కోడ్‌తో ఉచితంగా అప్‌గ్రేడ్ చేయనున్నారు.

**ఎందుకీ ప్రాజెక్టు**

- ఇప్పటివరకు పాన్ కార్డును ఆపరేట్ చేసే సాఫ్ట్‌వేర్ 15 నుంచి 20 ఏళ్ల నాటిది ఇది అనేక సమస్యలను తెచ్చిపెడుతుంది. దీన్ని పరిష్కరించేందుకు కొత్త విధానంలో పాన్ కార్డుకు సంబంధించి అన్ని వ్యవస్థలు డిజిటల్ విధానంలో తయారవుతాయి, తద్వారా ఫిర్యాదులు సకాలంలో పరిష్కారమవుతాయి.
- ప్రస్తుతమున్న పాన్ సిస్టమ్‌ను అప్‌గ్రేడ్ చేయడం, కోర్, నాన్ కోర్ పాన్/టాన్ యాక్టివిటీస్, పాన్ వెరిఫికేషన్ సేవలను ఏకీకృతం చేయడం ఈ కొత్త విధానం లక్ష్యం. కొత్త క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు డేటా స్థిరంగా, విశ్వసనీయంగా ఉండేలా చేస్తుంది. కొత్త ప్రక్రియ పనిని తగ్గిస్తాయి, మరింత పర్యావరణ అనుకూలమైనవిగా ఉంటాయి. అప్‌గ్రేడ్ చేసిన పాన్‌తో మీ డేటా గతంలో కంటే సురక్షితంగా ఉంటుంది.

## టెలీకాం సైబర్ సెక్యూరిటీ నిబంధనలు జారీ

- భారతీయ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ సంస్థలు, సేవలకు రక్షణగానూ, భద్రతాపరమైన సంఘటనలను నివేదించడానికి, బహిర్గతం చేయడానికి సంస్థలకు కచ్చితమైన సమయ వ్యవధితో పాటు మరిన్ని అంశాలతో టెలీకమ్యూనికేషన్స్ చట్టం 2023 కింద టెలీకాం సైబర్ సెక్యూరిటీ రూల్స్‌ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది.
- ఈ నిబంధనల ప్రకారం, టెలీకాం సంస్థల నుంచి ట్రాఫిక్ డేటా, ఇతర డేటా (మెసేజ్‌ల సారాంశం కాకుండా)లను కోరే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదా దాని అధికారిక సంస్థలకు ఉంటుంది. ఇచ్చిన సమాచారాన్ని టెలీకాం సంస్థలు గోప్యంగా ఉంచుతాయి.
- ఈ నిబంధనల ప్రకారం టెలీకాం సంస్థలు ఒక చీఫ్ టెలీకమ్యూనికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది.
- భద్రతాపరమైన సంఘటనలపై ఆరు గంటల్లోపు కేంద్రానికి ప్రాథమిక సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. తరువాత 24 గంటల్లో ఈ సంఘటనతో ప్రభావితమైన వినియోగదారుల సంఖ్య, భౌగోళిక ప్రాంతం, ఈ సంఘటనను ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యల వంటి అంశాలతో నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. టెలీకాం సంస్థలు ఏదైనా విదేశాల్లో తయారైన యంత్రాలు, సామగ్రిని వినియోగిస్తున్నట్లయితే దానికి అంతర్జాతీయ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఈఐ) సంఖ్యను తీసుకోవాల్సి ఉంటుంది.

**టెలీకమ్యూనికేషన్స్ చట్టం-2023**

- 1885 నాటి ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం, 1933 నాటి ఇండియన్ వైర్‌లెస్ టెలీగ్రాఫ్ చట్టం స్థానంలో ఈ చట్టం 2023 నుంచి అమల్లోకి వచ్చింది.



- టెలీకమ్యూనికేషన్స్ చట్టం 2023 ప్రకారం.. టెలీకాం రంగాన్ని ఆధునీకరించడం, జాతీయ భద్రతను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ముఖ్యమైన మార్పులను చేసింది.
- కాలం చెల్లిన చట్టాలను సవరించడంతో పాటు కొత్త నిబంధనలను అమలు చేయడం ద్వారా టెలీకమ్యూనికేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**ఎన్‌ఏబీఎఫ్ఐడీలో...**

నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఏబీఎఫ్ఐడీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 17
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ అనలిస్ట్, అనలిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: https://nabfid.org

**సీఈఈఆర్ఐలో...**

సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఈఈఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 33
- పోస్టులు: సైంటిస్ట్ (గ్రూప్ ఏ)
- అర్హతలు: ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జనవరి 7
- వెబ్‌సైట్: www.ceeri.res.in

**ఎన్ఎఫ్‌డీబీలో...**

హైదరాబాద్‌లోని నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్ఎఫ్‌డీబీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: కన్సల్టెంట్, మానిటరింగ్ అసిస్టెంట్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్
- విభాగాలు: టెక్నికల్, ఇన్సూరెన్స్, హిందీ, ఎఫ్ఐడీఐ
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: డిసెంబర్ 17
- వెబ్‌సైట్: https://nfdb.gov.in/ welcome/ recruitment

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : సోషల్ స్టడీస్, బయాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో మొదటి హెలికాప్టర్ అంబులెన్స్ సర్వీస్ ఎక్కడ ప్రారంభించారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. ప్రపంచ శాకాహార దినోత్సవం ఏటా ఏ రోజున జరుపుకొంటారు?
   1) నవంబర్ 1 2) నవంబర్ 2
   3) నవంబర్ 3 4) నవంబర్ 4
2. సాంకేతిక సహకారాన్ని మెరుగుపరచడానికి ఏ దేశంతో భారతీయ రైల్వే, రవాణా మంత్రిత్వ శాఖల ఒప్పందం చేసుకున్నది?
   1) స్విట్జర్లాండ్ 2) స్పెయిన్
   3) స్వీడన్ 4) బ్రెజిల్
3. ప్రఖ్యాత సోహ్రామ్ పెయింటింగ్‌ను ప్రధాని మోదీ ఏ దేశ అధ్యక్షుడికి బహుమతిగా ఇచ్చారు?
   1) ఇరాన్ 2) ఇరాక్
   3) రష్యా 4) చైనా
4. ఏ ప్రముఖ వినియోగదారు చెల్లింపులు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో విలీనాన్ని పూర్తి చేశాయి. ఆర్థిక సంస్థల కార్యకలాపాలు, ఆస్తులు, బ్రాండ్ గుర్తింపులను ఏ సంస్థ ఏకీకృతం చేసింది?
   1) Paytm 2) Slice
   3) Phone pe 4) CoCo
5. భారతీయ రిజర్వ్ బ్యాంకు వద్ద ఉన్న దేశ మొత్తం బంగారు నిల్వలు ఎంతకి చేరుకున్నాయి?
   1) 824.73 mt 2) 654.73 mt
   3) 954.73 mt 4) 854.73 mt
6. ఏ సదస్సు చర్చల్లో దేశాలు ప్రకృతి కూటమిని ప్రారంభించాయి?
   1) యూఎన్ కాప్ 14
   2) యూఎన్ కాప్ 15
   3) యూఎన్ కాప్ 16
   4) యూఎన్ కాప్ 17
7. ఆసియా ఆర్మ్ రెజ్లింగ్ కప్ 2024లో పతకాల పట్టికలో ఏ దేశం అగ్రస్థానంలో ఉంది?
   1) చైనా 2) రష్యా
   3) ఇండియా 4) కజకిస్థాన్
8. సుల్తాన్ జోహోర్ కప్ జూనియర్ హాకీలో భారత్ ఏ పతకం సాధించింది?
   1) గోల్డ్ 2) బ్రాంజ్
   3) సిల్వర్ 4) ఏదీకాదు
9. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌ని తిరస్కరించిన రెండో బ్రిక్స్ దేశం ఏది?
   1) బ్రెజిల్ 2) దక్షిణాఫ్రికా
   3) అర్జెంటీనా 4) రష్యా
10. ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
    1) దీపక్ 2) ప్రణవ్ చౌడ
    3) శుభా టోలె 4) విపిన్ కుమార్
11. ఎ1 అసెట్స్ హోల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ ఎండీగా ఎవరు నియమితులయ్యారు?
    1) అమిత్‌కుమార్ 2) ప్రణవ్ చౌడ
    3) హిమాన్షు 4) నీనా మల్హోత్ర
12. భారతీయ శాస్త్రవేత్తలు కొత్తగా కొనుగొన్న శనిగ్రహం పరిమాణంలో ఉన్న ఎక్సోప్లానెట్ పేరు?
    1) TOI-4455 2) TOI-5678
    3) TOI-123 4) TOI-6651b
13. డాంగ్‌ఫెంగ్-26 క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
    1) రష్యా 2) చైనా
    3) ఇజ్రాయెల్ 4) ఇరాన్
14. దేశంలో మహిళల కోసం ఉత్తమ కంపెనీలు ఒకటిగా ఏ బ్యాంకు 2024లో గుర్తింపు పొందింది?
    1) ఐసీఐసీఐ బ్యాంకు
    2) యాక్సిస్ బ్యాంకు
    3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
    4) డీబీఎస్ బ్యాంకు
15. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత్ ఏ సంవత్సరంలో ప్రారంభించింది?
    1) 2014 2) 2016
    3) 2018 4) 2020
16. హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ మొదటి డిజిటల్ లైబ్రరీని ఎక్కడ ప్రారంభించారు?
    1) బిలాస్‌పూర్ 2) మండి
    3) సిమ్లా 4) కులు
17. రాజస్థాన్‌లోని ఏ గ్రామం గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి జీరో వేస్ట్ మోడల్‌గా మారుతుంది?
    1) ఖురి 2) బిజైపూర్
    3) కలఖ్ 4) ఆంది
18. 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత క్యాన్సర్ చికిత్సను ఇటీవల ఏ దేశం ప్రకటించింది?
    1) నేపాల్ 2) శ్రీలంక
    3) భూటాన్ 4) బంగ్లాదేశ్
19. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ రియాద్‌లో ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ఎన్నో ఎడిషన్‌లో పాల్గొన్నారు?
    1) 7 2) 8 3) 9 4) 10
20. కోణార్క్ సూర్య దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం హోదాను ఏ సంవత్సరంలో మంజూరు చేసింది?
    1) 1980 2) 1982
    3) 1984 4) 1986
21. ఎన్‌టీపీసీ లిమిటెడ్‌కు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎవరు?
    1) కేఎస్ వ్యాస్ 2) కిశోర్ మక్వానా
    3) విజయభారతి 4) గుర్‌దీప్ సింగ్
22. ఇండియన్ కోస్ట్‌గార్డ్ కోసం గోవా షిప్‌యార్డ్ నిర్మించిన రెండు స్వదేశీ ఫాస్ట్ పెట్రోలింగ్ నౌకల పేర్లు?
    ఎ. అదమ్య బి. అక్షర్
    సి అప్రహార్
    1) ఎ, బి 2) ఎ, సి
    3) బి, సి 4) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2. 1 | 3. 3 | 4.2 |
| 5.4 | 6. 3 | 7. 4 | 8.2 |
| 9.1 | 10.3 | 11.1 | 12.4 |
| 13.2 | 14.4 | 15.1 | 16.1 |
| 17.4 | 18.1 | 19.2 | 20.3 |
| 21.4 | 22.1 | | |

1. 2024 సేఫ్ మహిళల చాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్న దేశం?
   1) ఇండియా 2) పాకిస్థాన్
   3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
2. 2024, అక్టోబర్‌లో ప్రతిష్ఠాత్మక మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ కిరీటాన్ని గెలుచుకున్న మొదటి భారతీయురాలు?
   1) నిఖితా పోర్వల్ 2) రీ సింఘా
   3) చవి వెర్గ్ 4) రాచెల్ గుప్తా
3. దేశంలో మొదటి హెలికాప్టర్ అంబులెన్స్ సర్వీస్ ఎక్కడ ప్రారంభించారు?
   1) ఎయిమ్స్ న్యూఢిల్లీ
   2) ఎయిమ్స్ జైపూర్
   3) ఎయిమ్స్ రిషికేశ్
   4) ఎయిమ్స్ బిలాస్‌పూర్
4. హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ విలువైన పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ షేర్లను ఎంత ఓపెన్ మార్కెట్ లావాదేవీ ద్వారా కొనుగోలు చేసింది?
   1) రూ.60 కోట్లు 2) రూ.40 కోట్లు
   3) రూ.50 కోట్లు 4) రూ.90 కోట్లు



5. వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 8 సెంచరీలు నమోదు చేసిన మొదటి భారతీయ మహిళ ఎవరు?
   1) రాధా యాదవ్ 2) స్మృతి మంధాన
   3) షెఫాలీ వర్మ 4) దీప్తి శర్మ
6. 2024లో గ్రాస్‌రూట్స్ ఫుట్‌బాల్ కోసం ఏ దేశపు ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఏఎఫ్‌సీ ప్రెసిడెంట్ రికగ్నిషన్ అవార్డు అందుకుంది?
   1) ఇండియా 2) శ్రీలంక
   3) నేపాల్ 4) బంగ్లాదేశ్
7. సీఐఐ స్పోర్ట్స్ బిజినెస్ అవార్డ్స్ 2024లో బెస్ట్ స్పోర్ట్స్ లీగ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఎవరికి లభించింది?
   1) ఇండియన్ ప్రీమియర్ లీగ్
   2) ప్రో కబడ్డీ లీగ్
   3) ఇండియన్ సూపర్ లీగ్
   4) ప్రో రెజ్లింగ్ లీగ్
8. ఇటీవల మరణించిన కేఎస్ పుట్టస్వామి ఏ రాష్ట్రానికి చెందినవాడు?
   1) కేరళ 2) తమిళనాడు
   3) ఒడిశా 4) కర్ణాటక
9. అయోధ్య ఇటీవల ఎన్ని దీపాలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పింది?
   1) 2.2 మిలియన్ దీపాలు
   2) 2.5 మిలియన్ దీపాలు
   3) 2.8 మిలియన్ దీపాలు
   4) 3.2 మిలియన్ దీపాలు
10. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనకు అర్హత పొందేందుకు కనీస వయస్సు ఎంత?
    1) 60 2) 65 3) 70 4) 75
11. ప్రపంచంలో అతిపెద్ద సోలార్ ఫ్లోటింగ్ ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యానికి చేరుకుంది. ఇది ఏ నదిపై ఉంది?
    1) ఇండస్ నది 2) గోదావరి నది
    3) నర్మదా నది 4) గంగా నది
12. క్లైమేట్ అండ్ హెల్త్ ఆఫ్రికా కాన్ఫరెన్స్ 2024 ఎక్కడ జరిగింది?
    1) కెన్యా 2) జింబాబ్వే
    3) కామెరూన్ 4) అంగోలా
13. దేశంలో జనాభా గణనను నిర్వహించడానికి ఏ మంత్రిత్వశాఖ బాధ్యత వహిస్తుంది?
    1) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
    2) రక్షణ శాఖ
    3) పర్యాటక శాఖ 4) హోం శాఖ
14. ఉత్తర అట్లాంటిక్ కుడి తిమింగలం ఐయూసీఎన్ పరిరక్షణ స్థితి ఏమిటి?
    1) Least concern
    2) Vulnerable
    3) Endangered
    4) Critically Endangered
15. కోయెల్ నది మూలం ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది?
    1) Parosnath hills
    2) Palamau tiger reserve
    3) Panna tiger reserve
    4) Pachmarhi hills
16. తైవాన్ భారతదేశంలోని ఏ నగరంలో తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్‌ను స్థాపించింది?
    1) బెంగళూరు 2) జైపూర్
    3) ముంబయి 4) భోపాల్
17. టైఫూన్ కాంగ్-రే ఇటీవల ఏ దేశాన్ని తాకింది?
    1) తైవాన్ 2) హాంగ్ కాంగ్
    3) వియత్నాం 4) జపాన్
18. గ్లోబల్ టీబీ రిపోర్ట్ 2024ను విడుదల చేసిన సంస్థ ఏది?
    1) గ్లోబల్ హెల్త్ రీసెర్చ్
    2) గ్లోబల్ హెల్త్ కౌన్సిల్
    3) UNEP 4) WHO
19. మెక్సికన్ అడవిలో దాగి ఉన్న మయన్ నగరాన్ని గుర్తించడానికి ఏ సాంకేతికతను ఉపయోగించారు?
    1) GPS 2) Lidar
    3) Sonar 4) MRI

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 3 | 4. 4 |
| 5. 2 | 6. 1 | 7. 2 | 8. 4 |
| 9. 2 | 10. 3 | 11. 3 | 12. 2 |
| 13. 4 | 14. 4 | 15. 2 | 16. 3 |
| 17. 1 | 18. 4 | 19. 2 | |

1. శ్రీలంకలోని మతపరమైన ప్రదేశాలను ప్రకాశవంతం చేయడానికి ఏ దేశం సారకప్పు వ్యవస్థలను అందించింది?
   1) ఇండియా 2) చైనా
   3) జపాన్ 4) రష్యా
2. మూడు టెస్టుల సిరీస్‌లో భారత్‌ను 3-0తో ఓడించిన జట్టు?
   1) బంగ్లాదేశ్ 2) శ్రీలంక
   3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా
3. కార్గిల్, లడఖ్‌లో జరుపుకొనే పంటల కాలం పండుగ పేరు?
   1) ఓనమ్ 2) లోహ్రి
   3) బైసాకి 4) శబ్-లా
4. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య దేశంలోని ఏ నగరంలో మొదటి ఆసియా బౌద్ధ శిఖరాగ్ర సదస్సు నిర్వహించాయి?
   1) ముంబయి 2) న్యూఢిల్లీ
   3) చెన్నై 4) బెంగళూరు
5. డుమా బోకో ఏ దేశానికి ఆరో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
   1) కాంబోడియా 2) బోట్స్‌వాన
   3) వెనెజులా 4) కొలంబియా
6. మహిళల శ్రమ భాగస్వామ్య సంరక్షణ బాధ్యతల ప్రభావం పేరుతో ఇటీవల ఏ సంస్థ నివేదికను విడుదల చేసింది?
   1) WHO 2) WTO
   3) ILO 4) World bank
7. అర్హత ఉన్న కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం దీపం 2.0 పథకాన్ని ప్రారంభించింది?
   1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
   3) ఏపీ 4) తెలంగాణ
8. కొలంబియా యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం నీటిలో ఆర్సెనిక్‌కు దీర్ఘకాలికంగా సరికావడం వల్ల ఏ ప్రధాన ఆరోగ్య ప్రమాదం ఉంది?
   1) Cardiovescular disease
   2) Neurological disorders
   3) Skin cancer
   4) Respiratory diseases
9. బాంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
   3) కర్ణాటక 4) ఉత్తరాఖండ్
10. ఏ రాష్ట్ర ప్రభుత్వం హీట్‌వేవ్‌ను రాష్ట్ర నిర్దిష్ట విపత్తుగా ప్రకటించింది?
    1) కేరళ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) తెలంగాణ
11. బలి పాడ్యమి పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
    1) కేరళ 2) రాజస్థాన్
    3) కర్ణాటక 4) ఒడిశా
12. భారత్, యూఎస్, సంయుక్త స్పెషల్ ఫోర్సెస్ ఎక్సర్‌సైజ్ వజ్ర ప్రహార్ 15వ ఎడిషన్ ఎక్కడ నిర్వహించారు?
    1) చెన్నై, తమిళనాడు
    2) హ్యూస్టన్, యూఎస్ఏ
    3) విశాఖ, ఏపీ
    4) ఇడాహో, యూఎస్ఏ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 4 | 4. 2 |
| 5. 2 | 6. 3 | 7. 3 | 8. 1 |
| 9. 1 | 10. 2 | 11. 3 | 12. 2 |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

